
బావుపేటలో బతుకమ్మ వేడుకలకు హాజరైన మంత్రి గంగుల కమలాకర్


క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ గోపి, ఇతర అధికారులు


బొమ్మకల్‌లో బతుకమ్మ వేడుకలకు హాజరైన మంత్రి గంగుల సతీమణి రజిత

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

- వేడుకలకు హాజరైన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ గోపి, సీపీ సుబ్బారాయుడు, ఇతర అధికారులు, ఉద్యోగులు


కేడీసీసీబీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సీఈవో, అధికారులు, సిబ్బంది

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 20 : జిల్లా కేంద్రంలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. కేడీసీసీ బ్యాంక్‌లో మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి ఆడారు. వేడుకలను బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రావు ప్రారంభించారు. డీజీఎం సుమమాల, ఏజీఎం శైలజ, స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డి, రమేశ్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో కలెక్టర్ డాక్టర్ గోపి దంపతులు, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, లైఫ్‌లైన్ దవాఖానలో బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, మహిళా సిబ్బంది ఆడిపాడారు. అలాగే, కెల్విన్ దవాఖానలో మేనేజింగ్ డైరెక్టర్ చింత సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. వైద్యులు, మహిళలు బతుకమ్మ ఆడారు. అలాగే, మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, మహిళా ఉద్యోగులు ఆడిపాడారు.

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 20: మండలంలోని బొమ్మకల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చగా, సాయంత్రం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి మహిళలు, యువతులు ఆడిపాడారు. కృష్ణనగర్‌లో ఎంపీటీసీ ర్యాకం లక్ష్మి-మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి బతుకమ్మ ఆడారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, గోకుల్‌నగర్, లక్ష్మీనగర్‌లో మహిళలు, యువతులు బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని వాగు, చెరువులో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బతుకమ్మ వేడుకలకు మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు.


బతుకమ్మను తీసుకువస్తున్న ఏఎంసీ చైర్మన్ రెడ్డవేని మధు దంపతులు

కొత్తపల్లి, అక్టోబర్ 20: కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ (బావుపేట), ఖాజీపూర్ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకొన్నారు. బావుపేటలో వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ హాజరై మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి వాటి చుట్టు తిరుగుతూ మహిళలంతా పాటలు పాడుతూ ఆడారు. దాండియా నృత్యాలతో సందడి చేశారు. చిన్న, పెద్దా తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మళ్లీ రావమ్మా.. బతుకమ్మ అంటూ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. వేడుకల్లో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు-సుప్రియ దంపతులు, సర్పంచ్ శాంత-శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.


క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ సతీమణి, అధికారులు


లైఫ్‌లైన్ దవాఖానలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది


కెల్విన్ దవాఖానలో.


బతుకమ్మను తీసుకువస్తున్న కొత్తపల్లి ఎంపీపీ శ్రీలత, కుటుంబ సభ్యులు


బొమ్మకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బావుపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి


వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

చొప్పదండి/రామడుగు, అక్టోబర్ 20: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని వీణాధరి విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండిలోని వీణాధరి విద్యానికేతన్ పాఠశాల 2002-03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రభాకర్, హరికృష్ణ, నరేందర్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్, సత్యం, మాలతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. పూర్వ విద్యార్థులు ముద్దసాని రాంచందర్, జితేందర్, ఆనంద్, సౌజన్య, సౌమ్య, గోపి, సతీశ్, రాజేందర్‌రెడ్డి, జీవన్‌ప్రసాద్, స్వప్న, శ్రీవిద్య, డాక్టర్ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల మద్దతు బీఆర్‌ఎస్‌కే

రామడుగు, అక్టోబర్ 20: తెలంగాణలో సబ్బండ వర్గాల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. రామడుగు మండలం వెదిర, దేశరాజ్‌పల్లి, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించే క్రమంలో పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు సుమారు రెండు వందల మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి సుంకె రవిశంకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలతోనే గ్రామాల్లోని సబ్బండ వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఎంపీపీ కలిగేటి కవిత-లక్ష్మణ్, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కొక్కెరకుంట విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ జూపాక కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, సర్పంచులు నాగుల సంగీత-రాజశేఖర్‌గౌడ్, ఉమ్మెంతల అభిషేక్‌రెడ్డి, జాడి లక్ష్మి-రాజమల్లు, ఎంపీటీసీలు వంచ మహేందర్ రెడ్డి, తొరికొండ అనిల్, తదితరులు పాల్గొన్నారు.


దేశ్‌రాజ్‌పల్లిలో యువకుడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుంకె రవిశంకర్